20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®


నిష్పక్షపాత వార్తల నిజదర్పణం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 14-11-2024 పేజీలు:10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 192 రూ॥ 6.00


## రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దాని ఎపిసోడ్-26




▸"లిడ్ క్యాప్" భూములను రియల్టర్లకు దోచిపెట్టాలని చూశారు.

▸కింది స్థాయి నుంచి పై స్థాయి ఉద్యోగులు కోట్లు సంపాదించుకున్నారు?

# "600 కోట్ల స్కామ్"లో "డి.ఆర్" "వాటా ఎంత"?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## ఎవరిని "సంతో(ష్)ష" పెడితే తనని తప్పించారు?

## పెద్దలందరికీ తెలిసే జరిగిందని "నేటిధాత్రి"తో చెప్పిన నిందితులు!

▸"డిఆర్"కు సంతోషం...ఇతరులకు శాపం!

▸డిఆర్‌ను తప్పించారా! తప్పించుకున్నాడా!!ఇతరులు మాత్రమే దొరికారా!ఇరికించారా!!

- ▸రిజిస్ట్రేషన్ల శాఖలో "రికాం లేని" అక్రమాలు.
- ▸"డిఆర్" సంతోషంగా చేతులు దులుపుకున్నాడు?
- ▸"600 కోట్ల" భూమి కొట్టేయాలని చూశారు.
- ▸ఫైజుల్లా వారసులను సృష్టించి పాగా వేయాలనుకున్నారు.
- ▸అడ్డంగా దొరికినా "డిఆర్" తప్పించుకున్నారు.
- ▸"పెద్దలను ప్రసన్నం" చేసుకొని సైడ్ అయ్యాడు.
- ▸రిజిస్ట్రేషన్ల లీలలు ఇంతింత కాదు!
- ▸అడ్డంగా దొరుకుతున్నా "అక్రమ రిజిస్ట్రేషన్లు" అగడం లేదు.
- ▸అడ్డూ అదుపు లేకుండా అక్రమాలు చేస్తూనే వున్నారు.
- ▸రిజిస్ట్రేషన్ల శాఖలో భయమన్నది లేదు.
- ▸ఉద్యోగం పోతుందన్న బాధ ఇసుమంతైనా లేదు.
- ▸ఉద్యోగం పోయినా పరవాలేదని భరితెగిస్తున్నారు.
- ▸మళ్ళీ ఉద్యోగం తెచ్చుకోవచ్చున్న ధీమాతోనే అక్రమాలు చేస్తున్నారు.
- ▸"పెద్ద వాళ్ల ఆశీస్సులతో" దందాలు మొదలుపెట్టారు.

- ▸దోచుకునే చేతులు ఆగడం లేదు..అక్రమ సంపాదన ఆపడం లేదు.
- ▸"600 కోట్ల" భూమి అప్పనంగా బిల్డర్లకు దోచిపెట్టారు? ▸బిల్డర్లలతో లాలూచీపడ్డారు!
- ▸ప్రభుత్వ భూమిని మాయం చేశారు. –అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసేశారు.
- ▸అడ్డంగా దొరికిపోయారు.."డిఆర్" మాత్రం చాకచక్యంగా తప్పించుకున్నాడు?
- ▸బేరాలు కుదుర్చుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగే సమయంలో "లీవ్" పెట్టి వెళ్లడం?
- ▸కిందిస్థాయి ఉద్యోగులతో అక్రమ రిజిస్ట్రేషన్ల పని పూర్తి చేయించడం?
- ▸ఏమైనా జరిగితే పై స్థాయి అధికారులము మేము కాపాడుతామని కిందిస్థాయి ఉద్యోగులకు హామీలు?
- ▸కిందిస్థాయి ఉద్యోగులు ఇరుక్కున్న తర్వాత అసలు మాకు తెలియదు ఆ సమయంలో మేము "లీవ్" లో ఉన్నాము అని చేతులెత్తేయడం?

## మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్ గా

# పాఠశాలలను సందర్శించిన జెడ్పీ సీఈవో



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను జెడ్పీ సీఈవో గణపతి బుధవారం సందర్శించారు.విద్యార్థుల చదువు బాగోగులపై పాఠశాల ప్రిన్సిపాల్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థుల తినే భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు తాజా కూరగాయలు,ఆకుకూరలు సమకూర్చి వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అలాగే వంట గదులు,పాఠశాలలోని పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్యనారాయణ గౌడ్, పాఠశాల ఎస్ఓ ఫణిబాల పాల్గొన్నారు.

# ఎన్యుమరెటర్ల పై అధిక పని భారం సరికాదు

## ఉపాధ్యాయుల ఆవేదన



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలోసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదలుపెట్టిన 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు డెడ్ లైన్ పెట్టుకున్నారు. ఇందుకోసం దాదాపు 90 వేల మంది సిబ్బంది అవసరం ఉండగా ఈ మేరకు విద్యా శాఖల నుంచి మాత్రమే ఎక్కువ సిబ్బందిని తీసుకున్నట్లు ఆరోపణ దీంతో కుల గణన సర్వేలో రోజువారి టార్గెట్‌తో తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఉపాధ్యాయ నాయకులు ఆరోపిస్తు న్నారు. ఒక్కో ఇంటికి సుమారు 40 నిమిషాలపై చిలుకు సమయం పడుతున్నందున రాత్రి 9 గంటల వరకు విధులు నిర్వహించినా,15 కుటుంబాలు సర్వే పూర్తి చేయడం సాధ్యం కావడంలేదని, 8 నుంచి 10 కుటుంబాల సర్వేనే సాధ్యం అవుతుందని, ఇది అధికారుల సర్వేలో కూడా వాళ్ళు గ్రహించిన వాస్తవ మని,వారు పేర్కొన్నారు. చలికాలం కావడంతో తొందరగా చీకటి అవుతున్నందు నమహిళా ఎన్యుమరేటర్లు ,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వారి పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకొని సాధక, బాధాకాలని కూడా పరిశీలించాలని వారు పేర్కొన్నారు.
ప్రాథమిక పాఠశాలల నుండి మాత్రమే ఎన్యుమరేటర్ల ను తీసుకోవడం పట్ల ఇటు విద్యార్థులు చదువు విషయంలో నష్టపోతున్నా రని, ఈ కుల గణన సర్వేలో మరి కొంతమంది సిబ్బందిని తీసుకుంటే కొంత పని భారం తగ్గే అవకాశం ఉందని, దీనితోపాటు స్వల్ప వ్యవధిలోనే కుల గణన సర్వే పూర్తి చేయగలిగే అవకాశం ఉందని, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపు రెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే




స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, చండ్రుగొండ ఎస్సై స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శికి పంప్ ఆపరేటర్ ఫిర్యాదు

## పంపు ఆపరేటర్ ను విధుల నుండి తొలగింపు




**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ పంపు ఆపరేటర్ దాసరి రాజయ్య పాత్రికేయుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గ్రామపంచాయతీకి చెందిన మంచినీటి నల్లపైపు(హెచ్డిఓ)లను ఆటోలో తరలిస్తుండగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్ దాసరి రాజయ్య, కరోబార్ శ్రీనివాస్ లు కలిసి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ కు సమాచారం చేరవేశారు.



గతంలో మంచినీటి మరమ్మతులు చేపట్టిన నేపథ్యంలో మిగిలిన పైపులను గ్రామపంచాయతీ వెనకాల భద్రపరిచామని రాజయ్య తెలిపారు. నేడు భద్రపరిచిన స్థలంలో చూడగా పైపులు లేకపోవడంతో ఈవిషయాన్ని గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ కు వెంటనే తెలియజేయడంతో ఈవిషయం నీకు అవసరం లేదు రేపటినుండి నువ్వు విధులకు హాజరు కావద్దని జీతం కూడా ఇవ్వనని ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అని దుర్భిశలాడాడని రాజయ్య విమర్శించారు. ఈవిషయంపై రాజయ్య లిఖితపూర్వకంగా గ్రామ కార్యదర్శికి బుధవారం ఫిర్యాదు చేశారు. తమ కాలనీకి నీరు రావడం లేదని కళ్లెం అంజయ్య అనే వ్యక్తి గ్రామ కార్యదర్శిని అడగగా నేను రాజయ్యను విధులనుండి తొలగించానని వేరే వాళ్ళతో నీటిని పెట్టిస్తానని కార్యదర్శి తెలిపాడని అంజయ్య తెలిపారు. రాజయ్యను ఎందుకు తొలగించారని అడగగా నన్ను అడగడానికి నువ్వు ఎవరు మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని కార్యదర్శి బెదిరించారని అంజయ్య పాత్రికేయులకు తెలిపారు. ఈవిషయంపై కార్యదర్శి శ్రీనివాసుని వివరణ కోరగా రేపటి నుండి విధులకు రాజయ్యను హాజరు కావద్దని చెప్పానని తెలిపారు. మీకు పంపు ఆపరేటర్ ను తొలగించే అధికారం ఉందా అని కార్యదర్శిని ప్రశ్నించగా నోటీసు జారీ చేస్తామని బదులిచ్చారు. పైపులు చోరికి గురయ్యాయని తెలిపిన కూడా పట్టింకోకుండా ఫిర్యాదు చేసిన పంప్ ఆపరేటర్ ను విదులనుంచి తొలగింపు చర్యలు తీసుకోవడంపై గ్రామంలోని ప్రజలు పలురకాలగా చర్చించుకుంటున్నారు. ఈవిషయంపై మండలం, జిల్లా స్థాయి అధికారులు చోరికి గురైన పైపులను రికవరి చేయడంతో పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సిరిసిల్ల జిల్లాలో మరో చేనేత కార్మికుడి ఆత్మహత్య

**సిరిసిల్ల జిల్లా, నేటిధాత్రి :**
రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగు తూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదరణ కరువై నేతలన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో ఎర్రం కొమురయ్య అనే నేత కార్మికుడు ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. చేనేత రంగం లో ఆర్డర్లు లేక ఉపాధి లేకపోవడంతో కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది, మృతునికి భార్య కమల, ఇద్దరు కొడుకులు శ్రీకాంత్, సాయి కిరణ్, కూతురు వరలక్మి ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో చెక్కులు పంపించేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేద ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ఎంతో సహాయపడుతుందని సబ్బండ వర్గాలసంక్షేమమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని మాట్లాడుతూ గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలనుమభ్యపెట్టి పరిపాలన సాగించకుండా ప్రజల శ్రేయస్సు కోసం పరిపాలన సాగిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని పేద ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రతిపక్ష పార్టీల మాయమాటలుకు నమ్మి ఎవరు మోస పోవద్దని ఈ సందర్భంగా తెలియజేస్తూ



గ్రామంలో చిలుకుల సంధ్యకి 24 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందని సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ వీప్ ఆదిశ్రీనివాస్ కు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి కి తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్‌కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఇట్టి కార్యక్రమంలో మన హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్ మండల అధ్యక్షులు ఎడ్ల తిరుపతి భాను హరీష్ నాగరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 39 కేంద్రాలలో 13845 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్లు 39 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 39, ఫ్లయింగ్ స్క్వాడ్ 6,అభ్యర్థులను గుర్తించుటకు గాను 139 మంది అధికారులు, రూట్ ఆఫీసర్లు 5, అబ్జర్వర్లు 40 మంది వీరు కాక స్టేట్ నుండి కూడా అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహరీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టిజిపిఎస్సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. సమీక్ష సమావేశం అనంతరం పరీక్షల నిర్వహణకు విధులు నిర్వర్తించే అధికారులకు, అబ్జర్వర్లకు పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ హరికృష్ణ, జిల్లా అధికారులు, చీఫ్ సూపర్డెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అబ్జర్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఇంటర్న్ షిప్‌లకు దరఖాస్తులకు ఆహ్వానం

భూపాలపల్లి నేటిధాత్రి
మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నోడల్ అధికారి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. చివరి తేది ఈ నెల 15వ తేది వరకు మాత్రమే ఉన్నదని తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటర్న్ షిప్ కు అవకాశం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. యువత తమ సొంత రాష్ట్రంలో కానీ లేదా ఏ ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ pminternship.mca.gov.in ఆన్లైన్‌లో దరఖాస్తులు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్ కేటాయించారని తెలిపారు. వయస్సు 21-24 మధ్య వయసు కలిగి ఉండాలని, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# పలు శుభకార్యాలకు హాజరైన ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మండల రాజయ్య కూతురు మండల స్వప్న- రాజ్ కుమార్, వల్బపూర్ గ్రామంలో దొమ్మటి మొండయ్య కుమారుడు లక్ష్మణ్ - నవ్య నర్సింగాపూర్ గ్రామంలో శీలం లింగారెడ్డి కూతురు శీలం దివ్య - వేణు రెడ్డి, బొంతు పల్లి గ్రామంలో ఎండీ సలీం కూతురు ఎండి ఉజ్మ - ఆరిఫ్‌ల వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడిదల ప్రణవ్ బాబు వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, ఎక్కడి రఘుపాల్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కామెడీ శ్రీపాల్ రెడ్డి, పోతరావేనా సతీష్ మండల రాజయ్య, ఎండి అకీమ్, దిలీప్, ప్రశాంత్, ఎండి సలీం, గెల్లు కొమురయ్య తదితరులు పాలుగోన్నారు.




# రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**జమ్మికుంట, నేటిధాత్రి :**
కరీంనగర్‌లోనీ స్పోర్ట్స్ స్కూల్లో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ బాలురు జమ్మికుంట విద్యార్థులు పాల్గొన్నారు. 67 కేజీల కేటగిరిలో ఆకాశ్ పదవ తరగతి,49 కేజీల కేటగిరీలో సాయి చరణ్ 9వ తరగతి, మరియు 40 కేజీల కేటగిరిలో సన ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తున్న విద్యార్థులను ఎంఈఓ హేమలత,పాఠశాల హెచ్ఎం నల్లగొండ సదానందం,ఫిజికల్ డైరెక్టర్ ప్రేమలత మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించినారు.



# మృతుల కుటుంబలను పరామర్శించిన ప్రణవ్ బాబు

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాండ్ర లక్ష్మణ్ గారి కుమారుడైన తాండ్ర శ్రీ హస్ కరీంనగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు మృతికి గల కారణాలు మృతుని తండ్రి లక్ష్మన్ అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎదులాపురం వెంకటేశ్వర్లు, గంజి లక్ష్మీ నర్స్ కుటుంబాలను పరామర్శించారు.



వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, ఎండి ఎజాజ్ పాషా అలె మధుసూదన్, కార్తీక్, సోహెల్, తదితరులు పాలుగోన్నారు.

# ఇటుక బట్టీని వెంటనే మూసివేయాలి

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ లోని ముదిగుంట గ్రామంలో ఎంఎస్ వి ఇటుకల బట్టి ద్వారా వచ్చే కాలుష్యంతో ప్రజలు ఆనారోగ్యం బారిన పడుతున్నారు.కావున ఎం ఎస్ వి ఇటుకల బట్టినీ వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ముదిగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యర్యంలో నిరసన ర్యాలీ చెయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల





మల్లేష్ మాదిగ మాట్లాడుతూ ఇటుక బట్టి నివాస గృహాల,ఇంటి స్థలాల మధ్యలో ఉండటం వలన ఎస్సీ కాలనీలో ఉన్న ప్రజలు శ్వాస కోస వ్యాధులతో,అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.అలాగే గతంలో ఇటుక బట్టి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాల కాలుష్యం ద్వారా కొంతమంది శ్వాస కోస వ్యాధులతో చనిపోవడం జరిగిందన్నారు.ఈ విషయంపై ప్రశ్నించిన యువకులపై అక్రమంగా కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న ఇటుక బట్టి యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని,ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇటుక బట్టిని వెంటనే మూసివేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సుందిల్ల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గద్దల బానయ్య మాదిగ ఎమ్మెస్పీ సినియర్ నాయకులు, జలంపల్లి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,రామగిరి రాము మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, నిట్టూరి ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,రామగిరి రాకేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి,ఆత్మకూర్ కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, రేగుంట నారాయణ మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగుంట గ్రామ అధ్యక్షులు, పోతు గంటి సుమన్ యువ నాయకులు,ఏముర్లా అరుణ్,లింగంపల్లి రాజకుమార్,పోతుగంటి సాయిరాం,ఎముర్ల వెంకటేష్,రేగుంట అంజి, శిరీష,లింగంపల్లి లింగమ్మ,రేగుంట సంరక్షణ,రేగుంట లక్ష్మి,రేగుంట చంద్రమ్మ,పోతుగంటి రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ డివిజన్ కార్యదర్శిగా కల్లూరి

**భద్రాచలం, నేటిధాత్రి :**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కల్లూరు వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక చోటు చేసుకుంది. గతంలో రెండుసార్లు డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన కల్లూరి పార్టీ కెనలేని సేవలు చేశారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర సమితి సభ్యులుగా, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులుగా కొనసాగుతున్నారు. మరోసారి డివిజన్ పార్టీ బాధ్యతలను పార్టీ ఆయనకు అప్పగించింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సిపిఐ ని గ్రామ గ్రామాన విస్తరింప చేసేందుకు కృషి చేస్తానని, డివిజన్ వ్యాప్తంగా సిపిఐ వందేళ్ళ జయంతి వేడుకలు నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాఘవపూర్ వద్ద శరవేగంగా రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు

**పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి:**
పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్ వద్ద మంగళవారం రాత్రి గూడ్స్ రైలు బోల్తా పడింది ఐరన్ రాడ్ వేసుకొని ఓవర్ లోడ్ తో వెళుతున్న గూడ్స్ రైలు 11 డబ్బాలు బోల్తా పడ్డాయి. దీంతో రాఘవపూర్ సమీపంలో యుద్ధ ప్రాతిపదికన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి, రాఘవపూర్,వద్ద జరుగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. మంగళవారం రాత్రి ఇక్కడ గూడ్స్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే.



ఈ సమాచారం అందుకున్న కలెక్టర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బుధవారం తెల్లారుజాము వరకు ఉండి పోలీసు సిబ్బంది తో కలిసి అవసరమైన చర్యలు చేపట్టినట్టు తెలిసింది. భారీ క్రేన్లుతో రైల్వే ట్రాక్ పై పడిపోయిన గూడ్స్ డబ్బాలనుసిబ్బంది తొలగిస్తున్నారు. తెగిపడ్డ విద్యుత్తు తీగలను పునరుద్దిస్తున్నారు.పట్టాలు తప్పిన గూడ్స్ రైలు డబ్బాలను క్లియర్ చేసే పనులు ప్రారంభించారు. రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్, పాటు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్, కోయ శ్రీహర్ష కూడా దగ్గరుండి పనులను పర్యకిస్తున్నారు.పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన గజ్జల లక్ష్మి సిద్ధార్థ




**దేస్క్, నేటిధాత్రి:**
ఈనెల గోవాలో ఏడు నుండి పదవ తారీకు వరకు జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో గజ్జల లక్ష్మీ సిద్ధార్థ 14 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల కేటగిరి పాల్గొని కుమిటే మరియు కటాస్ లో రెండు రజాత పథకాలను సాధించాడు ప్రస్తుతం హన్మకొండ సెంట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో 6 తరగతి చదువుతున్నాడు ఈ సందర్భంగా సెంట్ పీటర్స్ స్కూల్ చైర్మన్



డా" మాత్యాస్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ సునీత గారు మరియు అధ్యాపకులు క్రీడాకారులు అభినందన తెలియజేశారు అదేవిధంగా కరాటే మాస్టర్ లింగంపల్లి వంశీ ఆధ్వర్యంలో వరంగల్ నుండి శిక్షణ తీసుకొని డి అమర్నాథ్ 12 సంవత్సరాల మరియు 50 సంవత్సరాల క్యాటగిరిలో కుమిటే లో సిల్వర్ మరియు కటాస్ రజాత పథక సాధించాడు అదేవిధంగా జి కెవిన్ చౌదరి పది సంవత్స రాలు మరియు 25 సంవత్సరాల కేటగిరీలో కుమిటే లో రాజాత మరియు కటాస్ లో బంగారు పథకాలను సాధించారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్ లింగంపల్లి వంశీ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య మానసిక సమస్యలకు కరాటే శిక్షణ ఇంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.

# భద్రాచలం ముద్దుబిడ్డ శ్రీరామ్ త్రివేణి కి "డాక్టరేట్"

**భద్రాచలం, నేటిధాత్రి:**
భద్రాచలం లో నివసిస్తున్న శ్రీరాం దత్తాత్రేయ ధనలక్ష్మి చిన్న కుమార్తె శ్రీరామ్ త్రివేణి పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షహరాన్ పూర్ లో ఉన్న గ్లోకల్ విశ్వవిద్యాలయంలో గైడ్ ప్రొఫెసర్ క్రిషన్ పాల్ ఆధ్వర్యంలో "ఎంపిక చేసిన పప్పు ధాన్యాల పంటలలో వేరుముడి నిమటోడ్ ల ముట్టడిపై వాయు కాలుష్య కారకాల ప్రభావం పైన అధ్యయనం "అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ వరించింది. త్రివేణి డాక్టరేట్ సాధించడం అనేది వారి నాన్న యొక్క కోరిక అని ప్రస్తుతం ఆయన దివంగతులవడం వలన, ఈ ఆనంద సందర్భాన్ని వారి నాన్న తో పంచుకోలేకపోవడం చాలా బాధాకంమని కన్నీటి పర్యంతమయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచల మండల కేంద్రానికి చెందిన ధనలక్ష్మి ,దత్తాత్రేయ దంపతులకు నలుగురు పిల్లలు. వారిలో ఇంటికి చిన్నమ్మాయి త్రివేణి. నాన్న దత్తాత్రేయ పోలీసు ఉద్యోగం చేస్తూ, నలుగురు పిల్లల్ని ఉన్నత స్థాయి చదువులని చదివించారు



ఇప్పుడు ఫ్యామిలీలో అంతా ఖాకి యూనిఫాం లో ఉన్నవారే అధికం. భద్రాచలంలో వీరిని పోలీస్ కుటుంబం అని పిలిచేవారు. త్రివేణి కూడా పోలీసు ఉద్యోగాన్ని కోరుకున్నారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన పోలీస్ కాలేకపోయారు. దీంతో నాన్న దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని కష్టాలను, కన్నీళ్లను అధిగమిస్తూ త్రివేణి ను పీజీ వరకు చదివించారు. ఈమెకి 2011వ సంవత్సరంలో పవన్ నారాయణతో వివాహమయింది. వీరికి ఇద్దరు పిల్లలు శ్రీవత్స, వృక్ష ఉన్నారు. 2018 నుంచి ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మహబూబ్నగర్ లో అధ్యాపకులుగా విధులు కొనసాగిస్తున్న ఈమె 2009 నుండి 2018 వరకు పాల్వంచ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేశారు . ఈమె భర్త పవన్ నారాయణ ప్రోత్సాహంతో వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే డాక్టరేట్ సాధించి అందరి అభినందనలు అందుకుంటున్నారు.

# కలెక్టర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**▶▶ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.**

**చిట్యాల, నేటిధాత్రి:**
బుధవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ తో కలిసి మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బడుగు బలహీన వర్గాల పై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో విఫలం కావడం వల్ల వికారాబాద్ జిల్లా లగ్గిచర్లలి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యనాయక్ లపై గ్రామస్తులు దాడులు చేయడం జరిగిందని చెప్పారు. లగ్గిచర్ల గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో పాటు రెవెన్యూ అధికారులు , సిబ్బంది వారి అభిప్రాయాలను సేకరిస్తుండగా దురుద్దేశం పూర్వకంగా కొంతమంది దాడులకు పాల్పడినట్లు ఉందని,వారిపై కఠిన చర్యలు తీసుకో



వాలని ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. ఒక జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్ , అదనపు కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు సిబ్బంది పై రాళ్ళతో కర్రలతో దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని వరికోల్ పల్లె గ్రామంలో సింగవేణి కొమరమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం రోజున పరామర్శించిన చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగవేణి తానేష్ మరియు సీనియర్ నాయకులు మూదత్తు రమేష్ మహమ్మద్ సిరాజ్ మహమ్మద్ రంజాన్ యువజన కాంగ్రెస్ నాయకుడు అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు..

# భద్రాద్రి సీతారాములవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**భద్రాచలం, నేటిదాత్రి:**
భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని నేడు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు పుణ్యదంపతులు ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి ఎమ్మెల్యే దంపతులకు మరియు కుటుంబ సభ్యులకు వేదపండితులనదుమ స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ సంబధిత అధికారులు ప్రజాప్రతినిధులు-పోలీస్ అధికారులు, మీడియా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు


# కోటన్న మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు

**♦సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మాజీ అజ్ఞాత దలకమాండర్, దేవలగూడెం గ్రామ కమిటీ సభ్యులు ఈసం పాపారావు,కోటన్న మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, ఆదివాసి ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ తో బుధవారం మృతి చెందిన ఈసం పాపారావు అలియాస్ కోటన్నకు తన సొంత గ్రామం దేవలగూడెంలో పార్టీ శ్రేణులు ఎర్ర గుడ్డ కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగి న సంతాప సభలో వీరు మాట్లాడుతూ న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళంలో కోటన్న10 సంవత్సరాల పాటు పనిచేసి దళసభ్యుని స్థాయి నుండి దళ కమాండర్ వరకు పని చేసిన కోటన్న అనేక ప్రజా సమస్యలపై ప్రజలకు నాయకత్వం వహించి ఉద్యమాలు నడిపాడని అయినా ఇలా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం విప్లవ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పరిస్థితులలో ప్రజలకు నాయకత్వం వహించే వ్యక్తులు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకంమని అన్నా రు. ఈ సందర్భంగా కోటన్న మృతికి, భార్య, కొడుకు, కూతుర్లకు, మరియుబంధుమిత్రులకు సంతాప సానుభూ తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి అరేం నరేష్, జిల్లా నాయకులు యాకన్న,పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాల య్య, ఈసం మంగన్న, పెండేకట్ల పెంటన్న, పూనెం పొట్టయ్య, పాయం ఎల్లన్న, బుక్య వెంకన్న, బానోతులాలు, ఎస్కే అగ్గర్, మోకాళ్ళ ప్రసాద్, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి గాదెయ్య, పూణెం మల్లేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి అధ్యక్షులు గా చిర్ర అనిల్ గౌడ్




**మరిపెడ, నేటిధాత్రి**
పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చిర్ర అనిల్ గౌడ్ ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్ కుమార్ మంగళవారం కాకతీయ యూనివర్సిటీ కేంద్రంలో ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చిర్ర అనిల్ గౌడ్ ను తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అనిల్ గౌడ్ సేవా కార్యక్రమాలను గుర్తించి నియమించినట్లు తెలియజేశారు. మహిళా హక్కుల చట్టాలపై, వితంతు వికలాంగుల సదస్సులు నియమించి అనేక కార్యక్రమాలు చేసినందుకు అతని సేవను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు పదవి ఇచ్చిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్ కుమార్ గారికి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కు నా ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు, జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
మహాలక్ష్మి కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే జిఎస్ఆర్. కాంగ్రెస్ నాయకులు. ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి లక్ష 25 వేల ఆర్థిక సాయం అందజేతబి ప్రభుత్వపరంగా ఆదుకుం టామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే. అనారో గ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్తోమత లేక ఆస్తులు అన్ని అమ్మి తన కూతురు ప్రాణాన్ని కాపాడుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకొని, చలించి పోయిన వెంటనే హైదరాబాదులోని ఆసుపత్రికి వెళ్లి పాపను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వం చాటుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. వివరాల ఇలా ఉన్నాయి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రె రమేష్ -కవితల కూతురు మహాలక్ష్మి లివర్ సంబంధిత వ్యాధితో హైదరాబాద్లో



చికిత్స పొందుతున్న విషయం కాంగ్రెస్ నాయకులతో తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ నాయకులతో కలిసి హైదరాబాదులో ఆసుపత్రికి వెళ్లి, మహ లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు అంతా కలిసి చందాల రూపకంగా జమ చేసిన 50 వేల రూపాయలతో పాటు ఎమ్మెల్యే 75000 కలిపి మొత్తం లక్ష ఇరవై ఐదు వేల రూపాయలను మహ లక్ష్మి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహాలక్ష్మికి ఇప్పటివరకు అయినా ఖర్చుల బిల్స్ సేకరించాలని వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి,సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాప ఆరోగ్యం కోలుకొని ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చేవారికి ఏమైనా అవసరం ఉంటే సహకరిస్తామని మహాలక్ష్మి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సత్యనారాయణరావు కి,టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం,ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య,కోశాధికారి శాస్త్రాల కిరణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బండ రఘోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నేత గోనూరు యాదగిరి గుండె పోటుతో ఆకస్మిక మృతి

**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య నేత గోనూరు యాదగిరి బుధ వారం హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందారు మృతుడు యాదగిరి వనపర్తి ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షునిగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో సేవలు అందించారు ఆయన ఆకస్మిక మృతి పై రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజు,ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మి నారా యణ, ఆకుతోట దేవరాజ్,దాచ శివకు మార్, పిన్నం నరేందర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



# 17000.రూపాయల కె ఆపరేషన్ పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
17000/- కె అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్న పోస్టర్లు వైర ఎమ్మెల్యే. రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పల్లెలో గిరిజన ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం తక్కువ ధరల్లో అనేక ఆపరేషన్లు చేస్తున్న డాక్టర్ బిందుపల్లవినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు నాగరాజు నాగేశ్వరరావు ,సింధుపల్లవి,రామ్ చరణ్ నాయక్,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసి సెక్రెటరీ బానోతు కిషన్ నాయక్ ,బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి కాంగ్రెస్ నాయకుల రజాక్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లాలో దారుణం బాలికపై సర్పంచ్ అత్యాచారం

**అమరావతి, నేటిధాత్రి:**
ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తో పాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోలన నిర్వహించారు.



# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరెళ్ళ గ్రామానికిచెందిన తాండ్ర శ్రీనివాసరావు తోటలో ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తూ ఈ సదస్సులో సాగులో మెలుకువలు సస్యరక్షణ చర్యలు నీటి యజమాన్యం 2022.. 23వ సంవత్సరంలో వేసిన రైతులకు 2025 నాటికి వస్తుందని తోట సాగు చేస్తున్నప్పటి నుండి 30.వ. నెల వరకు పూత తొలగించాలని రైతులందరూ సమయానికి ఎరువులు వాడాలని తోటలను కలుపు లేకుండా ఆరోగ్యంగా కాపాడుకోవాలని ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ ఫామ్ గల ధర 19144 రూపాయలు ఉందని సందర్భంగా తెలియజేస్తూ రైతులందరూ పంటపై



అవగాహన చేసుకుంటూ అధిక లాభాలు వచ్చే విధంగా సాగు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి లత హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్ అగ్రికల్చర్ ఆఫీసర్ సంజీవ్ ఏ ఈ ఓ మౌలిక ఆయిల్ ఫామ్ టెక్నికల్ మేనేజర్ కర్ణాకర్ రెడ్డి మేనేజర్ ప్రేమ్ సాయిరెడ్డి ఆఫీసర్ హరీష్ రైతులు పాల్గొన్నారు




# హ్యాంగోవర్‌ను దూరం చేసే గోల్డ్ జెల్



జురిచ్, నేటిధాత్రి:
మద్యం తాగేటప్పుడు అది ఇచ్చే సంతోషం ఎంతో కానీ తెల్లవారి కలిగే హ్యాంగోవర్ మాత్రం దిమ్మ తిరిగేలా చేస్తుంది. హ్యాంగోవర్‌తో పాటు మద్యపానం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించేందుకు స్విట్జర్లాండ్‌లోని ఈటీహెచ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు కొత్త జెల్‌ను తయారుచేశారు. ఐరన్, గ్లూకోజ్, గోల్డ్‌తో చేసిన మిశ్రమాన్ని వే ప్రొటీన్‌తో తయారుచేసిన జెల్‌తో కలిపి చిన్న పిల్స్‌లా రూపొందించారు. వీటిని మద్యపానం ప్రారంభించే అర గంట ముందు వేసుకోవాలని వీరు తెలిపారు. సాధారణంగా మద్యం తాగగానే కడుపు, ప్రేగుల ద్వారా రక్తంలో కలిసి శరీరమంతా ప్రవహిస్తుంది. మద్యంలోని ఇథనాల్‌ను కాలేయం ఎసిటాల్డిహైడ్‌గా మారుస్తుంది. హ్యాంగోవర్‌కు ఇదే ప్రధాన కారణం. ఆ తర్వాత ఇది ఎసిటిక్ యాసిడ్‌గా మారి మూత్రం ద్వారా శరీరం బయటకు వెళ్లిపోతుంది. ఈ జెల్ వేసుకుంటే మాత్రం మద్యం రక్తంలో కలవకముందే ఎసిటిక్ యాసిడ్‌గా మారిపోతుందని, తద్వారా హ్యాంగోవర్ సమస్య ఉండదని, మద్యపాన దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయని పరిశోధకులు తెలిపారు.

# సూర్యుడి వేడికి కాలిపోయిన 3 శాటిలైట్లు




పెర్త్, నేటిధాత్రి:
సోలార్ యాక్టివిటీ అధికమవుతున్నదని, ఫలితంగా దిగువ భూకక్ష్యలోని ఉపగ్రహాలకు ముప్పు పెరుగుతున్నదని ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి కర్టిన్ యూనివర్సిటీ నుంచి బినార్ స్పేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా పంపిన బైనార్ 2, 3, 4 అనే మూడు చిన్న ఉపగ్రహాలు (క్యూబ్‌శాట్స్) గత వారం దిగువ భూకక్ష్యలో కాలిపోయాయి. ఇవి మూడు నెలలు పని చేసిన తర్వాత కాలిపోతాయని శాస్త్రవేత్తలు అంచనా వేయగా, రెండు నెలలకే దగ్ధమయ్యాయి. సోలార్ యాక్టివిటీ పెరగడమే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. 2026 నాటికి తగ్గే అవకాశం భూమిపైకి సూర్యుడి నుంచి ప్రవహించే కణాలు(చార్జ్‌డ్ పార్టికల్స్) పెరగడాన్ని సోలార్ యాక్టివిటీ పెరిగిందని పేర్కొంటారు. ఈ చార్జ్‌డ్ పార్టికల్స్ ఉపగ్రహాల ఎలక్ట్రికల్ భాగాలను కాల్చేస్తాయి. ఇప్పుడు అధికంగా ఉన్న సోలార్ యాక్టివిటీ 2026 కల్లా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# పెళ్లి బస్సు నదిలో పడి 14 మంది మృతి

▸▸ప్రాణాలతో బయటపడ్డ వధువు

పొరుగుదేశం పాకిస్థాన్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, వధువు మాత్రం ప్రాణాలతో బయటపడింది. గిల్గిట్-బాల్టిస్తాన్ లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 25 మందితో వెళ్తున్న బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి నదిలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 14 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 10 మంది కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో వధువు ఒక్కటే ప్రాణాలతో బయటపడినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె గిల్గిట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా అధికారులు భావిస్తున్నారు.





# ఈ జీవికి మరణమే లేదు

న్యూయార్క్, నేటిధాత్రి:
ఈ సృష్టిలో జన్మించిన ప్రతీ జీవికి మరణం తప్పదనేది అందరూ అనే మాట. అయితే, టర్రిటోప్సిస్ డోర్నీ అనే ఒక రకమైన జెల్లీఫిష్ మాత్రం ఇందుకు మినహాయింపు. వయసును రివర్స్ చేసుకొనే అసాధారణ సామర్థ్యం ఈ సముద్ర జీవికి ఉంది. 1883లో ఈ జెల్లీఫిష్‌ను మొదట శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనిపై పరిశోధనలు జరపగా ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాధారణ పరిస్థితుల్లో ఈ టర్రిటోప్సిస్ డోర్నీ జీవనచక్రం మిగతా జెల్లీఫిష్‌ల మాదిరిగానే ఉంటుంది. లార్వా దశతో మొదలై పాలిప్ దశ(యువ)లోకి, ఆ తర్వాత అడల్ట్ దశలోకి మారుతుంది. అయితే, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు, పర్యావరణ ఒత్తిడి కలిగినప్పుడు ఈ జీవి తన జీవనచక్రంలో వెనక్కు వెళ్లగలదు. దీని కణాలను పాలిప్ దశలోకి మార్చుకొని, మళ్లీ అక్కడి నుంచి జీవనచక్రాన్ని ప్రారంభించగలదు. తద్వారా ఇది మళ్లీ యవ్వనంలోకి వెళ్లడంతో పాటు వృద్ధాప్యంతో సంభవించే మరణాన్ని దూరం చేసుకోగలదు. సాధారణంగా 4-5 మిల్లీమీటర్ల వ్యాసంలోనే ఉండే ఈ రకమైన జెల్లీషిఫ్‌లను మధ్యధరా సముద్రంలో మొదట గుర్తించగా, ఇప్పుడు అన్ని సముద్రాల్లో కనిపిస్తున్నాయి.

# అబార్షన్ మాత్రలకు అమెరికాలో గిరాకీ

న్యూయార్క్, నేటిదాత్రి: అమెరికాలో అత్యవసర గర్భ విచ్ఛిత్తి మాత్రలకు హఠాత్తుగా డిమాండ్ ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన 24 గంటల వ్యవధిలో గర్భ విచ్ఛిత్తి మాత్రల ప్రధాన సరఫరాదారులలో ఒకరైన ఎయిడ్ యాక్సెస్‌కు గత 24 గంటల్లో ఈ మాత్రల కోసం 10 వేలకు పైగా విజ్ఞప్తులు వచ్చినట్టు వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. ఇది సాధారణంగా ప్రతిరోజు వచ్చే వాటికన్నా 17 రెట్లు అధికం. ట్రంప్ అధికారంలోకి వస్తే అబార్షన్ హక్కును రద్దు చేస్తారంటూ పెద్దయెత్తున ప్రచారం జరగడంతో వీటికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. గర్భం దాల్చని వారు సైతం ఈ గర్భవిచ్ఛిత్తి మాత్రల కోసం ఎగబడటం విశేషం.

# ఎర్రసముద్రంలో అమెరికా యుద్ధ నౌకలపై హౌతీల దాడులు

దేస్క్, నేటిధాత్రి:
ఎర్ర సముద్రం లో హౌతీ రెబల్స్ మరోసారి దాడులకు తెగబడ్డారు. అగ్రరాజ్యం అమెరికాకు చెందిన రెండు యుద్ధ నౌకల పై తాజాగా దాడి చేశారు. ఈ విషయాన్ని పెంటగాన్ తాజాగా వెల్లడించింది. బాబ్ అల్ మందాబ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న తమ యుద్ధ నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు దాడులు చేసినట్లు తెలిపింది. డ్రోన్లు, క్షిపణుల తో ఈ దాడులకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ దాడులను నౌకలోని తమ సిబ్బంది తిప్పి కొట్టినట్లు తెలిపింది. 'కనీసం ఎనిమిది వన్-వే అటాక్ అన్‌క్రూడ్ ఏరియల్ సిస్టమ్స్, ఐదు యాంటీ %-% షిప్ బాలిస్టిక్ క్షిపణులు, మూడు యాంటీ షిప్ క్రూయిజ్ క్షిపణులతో దాడి చేశారు. అప్రమత్తమైన యుద్ధ నౌకల్లోని సిబ్బంది హౌతీల దాడులను విజయవంతంగా తిప్పికొట్టారు. ఈ దాడిల్లో నౌకలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అందులోని సిబ్బందికి కూడా ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు' అని పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ తెలిపారు. కాగా, 2023 నవంబర్‌లో ఎర్ర సముద్రం, ఏడెన్ గల్ఫ్‌లో వాణిజ్య నౌకలే లక్ష్యంగా హౌతీలు దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే.







# సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపు

## 24 ఏళ్ల పాటల రచయిత అరెస్టు

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కు మరోసారి బెదిరింపు మెసేజ్ వచ్చింది. 5 కోట్లు డిమాండ్ చేశాడో వ్యక్తి. అతన్ని ఓ సాంగ్ రైటర్‌గా గుర్తించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినట్లు ఆ వ్యక్తి తన వార్నింగ్‌లో పేర్కొన్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కర్నాటకలోని రాయ్‌చూర్‌కు చెందిన సోహెల్ పాషా ఓ గేయ రచయిత. అయితే అతను రాసిన ఓ పాట ఫేమస్ కావాలన్న ఉద్దేశంతో సల్మాన్‌ను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. నవంబర్ 7వ తేదీన ముంబై ట్రాఫిక్ పోలీసులకు ఓ వాట్సాప్ నెంబర్ నుంచి బెదిరింపు మెసేజ్‌లు వచ్చాయి. తాను బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినట్లు ఆ మెసేజ్‌లో చెప్పాడు. సల్మాన్ 5 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరించాడు. మై సికందర్ హు అనే సాంగ్‌ను అతను రాశాడు. రాయ్‌చూర్ నుంచి సల్మాన్‌కు మెసేజ్ వచ్చినట్లు ముంబై పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత కర్నాటకకు ఓ బృందాన్ని పంపారు. వెంకటేశ్ నారాయణ్ అనే వ్యక్తి వద్ద ఆ నెంబర్ ఉన్నట్లు గుర్తించారు. కానీ నారాయణ మొబైల్ ఫోన్‌లో ఇంటర్నెట్ సౌకర్యం లేదు. కానీ అతని ఫోన్‌కు వాట్సాప్ ఇన్‌స్టాలేషన్ ఓటీపీ వచ్చినట్లు పోలీసులు పసికట్టారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి.. నారాయణ ఫోన్ వాడుకుని ఓటీపీ ఆధారంగా వాట్సాప్ ఇన్‌స్టాల్ చేసుకున్నట్లు తెలిసింది రాయ్‌చూర్ సమీపంలో ఉన్న మానావి గ్రామంలోని పాషాను క్రైం బ్రాంచీ పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం పాషాను ముంబైకి తీసుకువచ్చారు. వొర్లీ పోలీసులు అతన్ని విచారిస్తున్నారు.




# సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే

గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగా తో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్ తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.




# హోలీ డేన వస్తున్న కూలీ.. రజినీకాంత్ ఫ్యాన్స్ రెడీనా.. ?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఇటీవలే వెట్టైయాన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. కాగా తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కూలీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన కూలీ టైటిల్ టీజర్‌లో బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ యాక్షన్ పార్ట్ సినిమాపై అంచనాలు పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. కోలీవుడ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూలీకి సంబంధించి చాలా రోజుల తర్వాత విడుదల తేదీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని హోలీడేన విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే కూలీ చిత్రాన్ని మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదే నిజమైతే వేసవిలో తలైవా అభిమానులకు థియేటర్లలో పండుగే అని చెప్పొచ్చు. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కూలీలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతున్నట్టు సమాచారం. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# నా సినీ ప్రయాణంలో అదే అర్థం చేసుకున్నా

ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీలో కూడా వినూత్న కథాంశాల్లో నటించే అవకాశం లభిస్తున్నదని, తన కెరీర్‌లో ఇదొక కీలకమైన సమయమని వ్యాఖ్యానించింది రష్మిక మందన్న. స్క్రిప్ట్‌ల ఎంపిక విషయంలో తన అభిప్రాయాలు చాలా మారాయని, ఇప్పుడు సవాలుతో కూడిన పాత్రల కోసం ఎదురుచూస్తున్నానని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'పాన్ ఇండియా నటిగా అన్ని భాషల వాళ్లను మెప్పించేలా కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్నా. పుష్ప-2, హిందీలో 'ఛావా' వంటి చిత్రాలను ఓ సవాలుగా తీసుకున్నా. నటిగా నాలోని భిన్న కోణాల్ని ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నా. తెరపై చూసుకున్నప్పుడు నాకు నేనే సర్‌ప్రైజ్‌గా అనిపించాలి. అలాంటి పాత్రల్ని ఎంచుకుంటున్నా' అని చెప్పుకొచ్చింది. సోషల్‌మీడియాలో వచ్చే ట్రోలింగ్స్, వ్యక్తిగత విమర్శల గురించి మాట్లాడు తూ 'అనవసరమైన విషయాల మీద దృష్టి పెట్టి నాలోని ఎనర్జీని వృథా చేసుకోను. నేను ప్రతీ విషయంలో ఆశావహదృక్పథంతో ఉంటాను. సినీ రంగంలో సహనం అన్నింటకంటే చాలా ప్రధానమైనది. కాస్త ఓపిక పడితే చాలు ప్రతీకూల పరిస్థితులన్నీ సర్దుకుంటాయని ఈ ప్రయాణంలో అర్థం చేసుకున్నా' అని చెప్పింది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగు, హిందీ భాషల్లో ఆరు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



# మహేశ్ బాబు ఎస్‌ఎస్‌ఎంబి 29 బడ్జెట్‌పై క్లారిటీ వచ్చేసింది

ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వసూళ్లు రాబడుతుందనే టాక్ మాత్రమే మొదట వినిపిస్తుంది. బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత అంతకు మించిన ట్రెండ్ క్రియేట్ చేసేందుకు రెడీ అవుతోంది ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు లీడ్ రోల్‌లో రాబోతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ గ్లోబల్ అడ్వెంచరస్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇంతకీ అదేంటనుకుంటున్నారా..? అదేనండి బడ్జెట్. ఎస్ఎస్ఎంబీ 29 రూ.1000 కోట్లకుపైగా బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ విషయాన్ని ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఓ చిట్‌చాట్‌లో స్పష్టం చేశారు. అంతేకాదు భారీ స్థాయిలో ఉండబోతున్న ఈ చిత్రంలో హాలీవుడ్ యాక్టర్లు, సాంకేతిక నిపుణులు భాగం కాబోతున్నారని చెప్పారు. తమ్మారెడ్డి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండమే కాదు.. సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తున్నాయి. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సందడి చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోంది.





20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

# 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 ఏళ్ల వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...

మీ
కట్టా శివసుబ్రమణ్యం, డైరెక్టర్
8520007444



మీ
కట్టా రాఘవేంద్ర రావు, ఎడిటర్
9908658888, 8297779999


# ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే ప్రక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. 'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి



భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.



# ప్రజా సంక్షేమానికి ఎన్డీఏ కట్టుబడి ఉంది

## వైద్యశాలకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ

**పాట్నా,నేటిధాత్రి:**

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ బీహార్‌లోని దర్భంగాలో ఎయిమ్స్ వైద్యశాలకు శంకుస్థాపన చేశారు. సుమారు 12 వేల కోట్ల ఖరీదైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ప్రజల సంక్షేమానికి ఎన్డీఏ సర్కారు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. దర్భంగా ఎయిమ్స్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్య విషయాల్లో పెను మార్పు రానున్నట్లు ఆయన వెల్లడించారు. పొరుగు దేశమైన నేపాల్ నుంచి కూడా వైద్య చికిత్సకు జనం రానున్నట్లు ఆయన తెలిపారు. బీహార్‌లో ఎంతో అభివృద్ధి జరుగుతోందని ప్రధాని అన్నారు. గత ప్రభుత్వాలు బీహార్ ప్రజలు ఆరోగ్యం గురించి ఆలోచించలేదని, ఆరోగ్య మౌళికసదుపాయాల్ని కల్పించలేకపోయినట్లు చెప్పారు. గతంలో ప్రభుత్వాలు తప్పుడు వాగ్దానాలు చేశాయని, కానీ నితీశ్ కుమార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితి మెరుగైందన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారి కోసం దేశవ్యాప్తంగా 1.5 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను కల్పించిందని, మరో 75వేల మెడికల్ సీట్లను సృష్టించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. నితీశ్ కుమార్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, రాష్ట్రంలో ఉన్న జంగిల్ రాజ్‌ను తొలగించినట్లు ఆయన తెలిపారు. వరద సమస్యలను దూరం చేసేందుకు బీహార్‌లో ఎన్డీఏ సర్కారు సుమారు 11 వేల కోట్ల ప్రాజెక్టులను అమలు చేస్తోందన్నారు.

# ఎంతటోన్నైన వదలం



**హైదరాబాద్,నేటిధాత్రి:**

వికారాబాద్ కలెక్టర్, అధికారులపై దాడి ఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి త్వరలోనే మీడియా ముందుకు తీసుకువస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారి ఆగడాలు ఏమాత్రం సాగవని మంత్రి హెచ్చరించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి పొంగులేటికి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు.

జైల్లో పెట్టి ధర్నాలు చేస్తారా?

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. " కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకుంది. ప్రతిపక్షాలు ధర్నాలు, నిరసనలు చేయాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను జైళ్లలో పెట్టినవారు ఇప్పుడు పచ్చ కండువా వేసుకుని వారి వద్దకే వెళ్లి మద్దతు ఇస్తున్నామని చెబుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతన్నలను జైళ్లలో పెట్టి ఇప్పుడు ధర్నాలు, నిరాహార దీక్షలు, పోరాటాలు అంటూ వారిని మోసం చేస్తున్నారు. ధరణి చట్టంతో అనేక ఇబ్బందులు పడ్డామని రైతులు, భూ యజమానులు చెప్పిన విషయం గుర్తు లేదా?. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం. అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం. ఇవాళ అత్యధికంగా వాటికి సంబంధించిన అర్జీలే వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్‌ల ఆశ పెట్టి గత పదేళ్లపాటు ఎన్నికల్లో గెలిచింది. కానీ వాటిని ఇంతవరకూ కట్టించలేదు.

### వారికే రూ.5లక్షలు ఇస్తాం..

తెలంగాణ పేద ప్రజలకు 24 లక్షల ఇళ్లు కట్టిస్తామని మేము చెప్పాం. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. లబ్ధిదారులు నాలుగు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుంది. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. విడతల వారీగా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తాం. ఇంటిని మహిళా యజమాని పేరిట ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యం. అసెంబ్లీ సాక్షిగా దేశానికే రోల్ మోడల్‌గా ఉండే కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం. ధరణినీ విదేశీ సంస్థలకు బీఆర్ఎస్ తాకట్టు పెట్టింది. దానిని నెల కిందటే విడిపించాం. త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.

### రుణమాఫీ పక్కా..

రైతు రుణమాఫీ కింద రూ.2 లక్షల చొప్పున ఇంకా కొంత మంది రైతులకు అందించాల్సి ఉంది. ఇందిరమ్మ రాజ్యంలో తొండి ఆట ఆడం. మిగిలిన అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుగు సాగుతున్నాం. రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. లగుచర్ల ఇష్యూలో కాస్త ఓపిక పడితే ఒక్కొక్కటిగా అన్ని విషయాలూ బయటకు వస్తాయి. దాడి వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం శిక్షిస్తాం. ప్రతిపక్షం మాదిరిగా తొందర పడాల్సిన అవసరం లేదు" అని చెప్పారు.

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన



**హైదరాబాద్,నేటిధాత్రి:**

సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్ట్‌లు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు. అయితే సీఎం సొంత అల్లుడు సత్యనారాయణ రెడ్డి మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీ విస్తరణ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్ళని రేవంత్.. మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాత్రం వెళ్తారన్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ఢిల్లీకి వెళ్లా

నేను ఢిల్లీకి వెళ్లింది అనుముల కుటుంబ కుంభకోణాలు బయటపెట్టేందుకు వెళ్లానని, మళ్లీ కూడా కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఢిల్లీకి వెళితే బీజేపీతో కాళ్ల బేరానికి వెళ్లినట్లా..? మరీ బీజేపీకే చెందిన గవర్నర్‌ను రేవంత్ రెడ్డి కలిస్తే అది కాళ్ల బేరానికి వెళ్లినట్లు కాదా..? అదానీ కాళ్లు పట్టుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మీద ఈడీ కేసు కాకుండా చూసుకున్నాడా..? లేదా..? చెప్పండి. నేను మలేషియా వెళ్లకుండానే వెళ్లినట్లు మీడియా వాళు ఎలా రాస్తారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం నిర్ణయం కారణంగా అధికారులు బలి అవుతున్నారు. ప్రభుత్వం కుట్రలో అధికారులు బలి కావద్దని కోరుతున్నా. కొడంగల్‌లో రైతులతో భూసేకరణ పంచాయితీ వచ్చినప్పుడు పిలిచి మాట్లాడని కుసంస్కార ప్రభుత్వం ఇది. మా ప్రభుత్వంలో కూడా భూ సేకరణ సమస్యలు వస్తే రైతులను మెప్పించి ఒప్పించి, వాళ్ల కడుపులో తల పెట్టి మేము మంచి పరిహారం ఇచ్చాం. మల్లన్న సాగర్ వంటి ప్రాజెక్టును పూర్తి చేశాం. కానీ ఈ ముఖ్యమంత్రికి 9 నెలలుగా కొడంగల్‌లో ఆందోళన చేస్తున్న రైతులను కలిసే సమయం లేదని కేటీఆర్ మండిపడ్డారు. కలెక్టరే స్వయంగా దాడి జరగలేదని చెబుతున్నాడు. ఐజీ మాత్రం దాడి జరిగిందంటున్నారు. కానీ ఇది ఇంటలిజెన్స్ వైఫల్యం. దాడి జరుగుతున్న సమయంలో సెక్యూరిటీ ఏదీ? ఉద్దేశ పూర్వకంగా గొడవ సృష్టించి రైతులు భూసేకరణకు సహకరించటం లేదని భూములను గుంజుకునే కుట్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రికి రియల్ ఎస్టేట్ ఫార్ములా, బ్యాగ్‌ల ఫార్ములా మాత్రమే తెలుసు. ఈయనకు ఈ రేస్ అంటే ఏంటో తెలుసా..? అని ప్రశ్నించారు. 11 నెలలుగా రోజుకో కుంభకోణం పేరుతో టైంపాస్ ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీడియా కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. మేము తప్పకుండా లగచర్ల రైతులకు అండగా ఉంటాం. ఆ ప్రాంతానికి మా పార్టీ నాయకులం వెళ్తాం. పీడిత, గిరిజన రైతులకు మేము కచ్చితంగా అండగా నిలబడతాం. లంబాడా హక్కుల సమితి వాళ్లను కూడా కలిసి వాళ్లతో పోరాటం చేస్తాం. భూ సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి కుటుంబం చేస్తున్న దోపిడీ ప్రజల ముందు పెడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ధాన్యం దళారులపాలు



▸▸ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం

▸▸బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వద్ద లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# రోడ్డెక్కిన రైతులు

## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం




**మహబూబ్‌నగర్,నేటిధాత్రి:**

ధాన్యం కొనుగోళ్లలో రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామంలో నేటికీ వడ్లు కొనుగోలు ప్రారంభించలేదంటూ ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎంతో కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం మొలకెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ట్రాక్టర్‌కి కట్టి ఊరేగించిన అనంతరం దహనం చేశారు.



# ఇందిరమ్మ పాలన కాదు.. రాక్షస పాలన

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పరిపాలన అని చెబుతూనే రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చుపెట్టారు. న్యాయం కోసం ప్రజలు ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. నడి రాత్రి రైతులను అరెస్టు చేయడమే మీ రైతు రాజ్యమా..? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలపై ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. జనం మిమ్మల్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, అక్రమంగా అరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999